GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 5-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# అభివృద్ధి, సంక్షమమే కాంగ్రెస్ ధ్యేయం: ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

- సెమీ కండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు కృషి..
- రామగుండం ఎయిర్‌పోర్ట్ సర్వే పూర్తి
- ఉపాధి హామీపై కేంద్రం కుట్ర చేస్తోంది.. నిధుల కోత దారుణం
- మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎంపీ మీడియా సమావేశం
- మంచిర్యాల,పెద్దపల్లిలో పరిశ్రమలే లక్ష్యం: ఎంపీ వంశీకృష్ణ

2లో






# వైభవంగా మల్లన్న జాతర

తాండ్ర్యాలలో బోనాలతో వెళ్తున్న గ్రామస్థులు

కథలాపూర్, జనవరి 4 కథలాపూర్ మండలంలోని తాండ్ర్యాలలో ఆదివారం మల్లన్న జాతర వైభవోపేతంగా సాగింది. గ్రామ శివారుల్లో ఉన్న మల్లన్న గుట్టపైకి ఉదయం నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. మల్లన్న కల్యాణం సాంప్రాదాయ రీతిలో అర్చకులు కన్నుల పండవగా నిర్వహించగా చుట్టు పక్కన గ్రామాల నుంచి వచ్చిన జనాలు వీక్షంచారు. ఇంటికొకరు చొప్పున మల్లన్న స్వామికి బోనాలు సమర్పించే కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా కొనసాగింది. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతరకు హాజరు కాగా అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విప్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగ శివానిరంజిత్, ఆచార సంఘ సభ్యులు, గ్రామ

## అయ్యప్ప ఆలయంలో వసూళ్ల పర్వం..!!

### వ్యాపార కేంద్రాలుగా మారిన ఆధ్యాత్మిక నిలయాలు

### ఆలయ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన హిందూ సంఘాలు



క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అర్చనలు అభిషేకాలు పేద భక్తులకు అందనంత దూరంలో ఉన్నాయి. అర్చనకు మూడు.. అభిషేకానికి ఆరు.. అంటూ ఆలయంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఒక్కో రేట్ ఫిక్స్ చేయడంతో ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆలయాలు వ్యాపార కేంద్రాలు కాకూడదని గతంలో హైకోర్టు వంటి సంస్థలు స్పష్టం చేసినా ఆలయ యాజమాన్యాలు మాత్రం వ్యాపారాలకు కేంద్రబిందువుగా ఆలయాలను మార్చుకోవడంతో హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే..ఆదివారం ఉదయం.. మహాదేవపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప

2లో

# అభివృద్ధి, సంక్షమమే కాంగ్రెస్ ధ్యేయం: ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాల (క్రైమ్ మిర్రర్): ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల సంక్షమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను సమర్థంగా అమలు చేస్తోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

**పారిశ్రామికాభివృద్ధి - ఉపాధి**

మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో పారిశ్రామిక ప్రగతి కోసం పార్లమెంట్‌లో గళం విప్పినట్లు ఎంపీ తెలిపారు. రాజకీయ కారణాలతో సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించినప్పటికీ, ఈ ప్రాంతంలో రూ. 500 నుండి రూ. 1000 కోట్ల పెట్టుబడితో సెమీ కండక్టర్ పరిశ్రమలను తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. బెల్లంపల్లిలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా ఇప్పటికే 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, నిరుద్యోగ యువతే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. మందమర్రిలో లెదర్ పార్క్, మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రూ. 4 వేల కోట్లతో పెద్దపల్లి,మణుగూరు రైల్వే లైన్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. హమాలీవాడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం రూ. 10 కోట్లు మంజూరయ్యాయన్నారు. మంచిర్యాలలో వందే భారత్ రైలు హాల్టింగ్ వల్ల ప్రజలకు సౌకర్యంతో పాటు రైల్వేకు ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు. రామగుండం బసంత్‌నగర్‌లో ఎయిర్‌పోర్ట్ ఫీజిబిలిటీ సర్వే పూర్తయ్యిందని, త్వరలోనే విమాన ప్రయాణం కల సాకారం కాబోతుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందని వంశీకృష్ణ ధ్వజమెత్తారు. కూలీ దినాలను 100 నుంచి 60కి తగ్గించడం, రూ. 90 వేల కోట్ల నిధుల కోత విధించడం దారుణం. మహాత్మా గాంధీ పేరును తుడిచేయాలనేదే బీజేపీ లక్ష్యం అని అన్నారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను రూ. 10 వేలకు పెంచాలని డిమాండ్ చేశామని, అలాగే యూరియా దిగుమతుల్లో కేంద్రం విఫలం కావడం వల్లే రైతులు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. చెన్నూర్, క్యాతనపల్లి ప్రాంతాల్లో అమృత్ స్కీమ్ఉ2.0 ద్వారా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. పత్తి కొనుగోలు సమస్యలను సీసీఐ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో ఇసుక స్కామ్‌లు జరిగిన మాట వాస్తవమని, కాంగ్రెస్‌పై అనవసరంగా బురదజల్లడం మానుకోవాలని హితవు పలికారు. దేశంలో బహిరంగంగా ఓటు చోరీ జరుగుతోందని, బీహార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ప్రజాస్వామ్యానికి విఘాతమని ఆయన ఆందోళన వ్యక్.

**ఉపాధి హామీపై కేంద్ర కుట్రను తిప్పికొడతాం ఉ సెమీ కండక్టర్ యూనిట్లు తీసుకొస్తాం**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పలు అభివృద్ధి, రాజకీయ అంశాలపై స్పందించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజల సంక్షమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో పరిశ్రమలు తీసుకురావడానికి పార్లమెంట్‌లో గళం విప్పినట్లు చెప్పారు. రాజకీయ కారణాలతో సెమీ కండక్టర్ యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌కు తరలించారని ఆరోపించారు. అయినప్పటికీ 500 నుంచి వెయ్యి కోట్ల పెట్టుబడితో సెమీ కండక్టర్ పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకువచ్చే ప్రయత్నం కొనసాగుతోందన్నారు. మంచిర్యాలలో వందే భారత్ రైలు హాల్టింగ్ వల్ల ప్రయాణికుల ఇబ్బందులు తొలగడంతో పాటు రైల్వేకు ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈఎల్ఐ స్కీమ్‌ను పార్లమెంట్‌లో ప్రస్తావించడంతో రూ.80 వేల కోట్ల నిధులు, హమాలీవాడ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌కు రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శించారు. కూలీ దినాలను 100 నుంచి 60కి తగ్గించడం, రూ.90 వేల కోట్ల నిధులను కోత విధించడం దారుణమన్నారు. మహాత్మా గాంధీ పేరు లేకుండా చేయాలనేదే బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. మందమర్రిలో లెదర్ పార్క్, మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెద్దపల్లిఉమణుగూరు రైల్వే లైన్‌కు రూ.4 వేల కోట్లతో పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. చెన్నూర్, క్యాతనపల్లిలో అమృత్ స్కీమ్ఉ2.0 కింద శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి పనులు కొనసాగుతున్నాయన్నారు. 163 పెండింగ్ పనులు పూర్తి చేయాలని కేంద్ర మంత్రులను కోరినట్లు చెప్పారు. పత్తి కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సీసీఐ దృష్టికి తీసుకెళ్లామన్నారు. యూరియా దిగుమతుల్లో కేంద్రం విఫలమైందని, రామగుండం ఎరువుల కర్మాగారాన్ని సరిగా నడపకపోవడంతో ఉత్పత్తి తగ్గి రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు.

# ఒక్క రూపాయి లాభం చూపించి కోట్లు కొట్టేశారు!

ఈ ఏడాది మొదటి రోజే రూ. 4.5 కోట్లు కొట్టేసిన సైబర్‌చీటర్స్

సిటీబ్యూరో, జనవరి 4 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరాలు తగ్గుతున్నాయని ఒక పక్క అధికారులు చెబుతున్నా.. మరో పక్క నేరగాళ్లు పంజా విసురుతూనే ఉన్నారు. ఈ ఏడాది మొదటి రోజే మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో ఇద్దరు వ్యక్తుల నుంచి సైబర్‌నేరగాళ్లు రూ. 4.5 కోట్లు కొట్టేశారు. స్టాక్స్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలొస్తాయని నమ్మిస్తూ స్ర్కీన్‌పై రూ.కోట్ల లాభం చూపించి.. వాటిని విత్ డ్రా చేసుకోవాలంటే ట్యాక్స్‌లు చెల్లించాలని నమ్మిస్తూ రూ.కోట్లు కాజేశారు. మోసపోయిన వారిలో ఒకరు వ్యాపారి కాగా మరొకరు డిఫెన్స్ సంస్థలో పనిచేసిన రిటైర్డు అధికారి కావడం గమనార్హం. తన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, తెలిసిన వారు, బంధువుల వద్ద అప్పులు తెచ్చి ఇందులో పెట్టుబడి పెట్టగా ఒక్క రూపాయి లాభం చూపించి సైబర్‌నేరగాళ్లు కోట్లు కొట్టేశారు. పెద్ద అంబర్‌పేట్ ప్రాంతంలో నివాసముండే వ్యాపారి గత ఏడాది నవంబర్‌లో ఫేస్‌బుక్ బ్రౌజ్ చేస్తుండగా ఇన్వెస్ట్‌మెంట్స్‌కు సంబంధించిన ప్రకటన కన్పించింది. దానిని క్లిక్ చేయడంతో నోముర సెక్యూరిటీస్‌కు సంబంధించి నోముజీక్యూ ఐ-189 పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌కు బాధితుడి నెంబర్‌ను యాడ్ చేశారు. ఆ గ్రూప్‌లో ఉన్నవారు స్టాక్స్ గురించి చర్చించుకుంటూ మేం ఫలాన స్టాక్స్‌లో పెట్టుబడి పెడితే ఇన్ని లాభాలొచ్చాయని చెప్పుకుంటూ స్ర్కీన్ షాట్స్ షేర్ చేశారు. దీంతో తాను కూడా ట్రేడింగ్ చేసేందుకు ముందుకెళ్లాడు. ఈ నేపథ్యంలోనే సైబర్‌నేరగాళ్లు పంపించిన హెచ్5.ఏఆర్ఏవైఏఏ.ఆఆ పేరుతో పంపించిన లింక్‌ను క్లిక్ చేసి, యాప్ డౌన్‌లోడ్ చేసుకొని, అకౌంటర్ క్రియేట్ చేసుకున్నాడు. బాధితుడికి కావ్యారెడ్డి అనే పేరుతో ఒక చీఫ్ అపరేటర్, అడ్వయిజర్‌ను కేటాయించారు. దీంతో మొదట రూ.40 వేలు పెట్టుబడి పెట్టడంతో కొన్ని లాభాలు కన్పించాయి. వాటిని విత్‌డ్రా చేసుకున్నాడు. మీరు ఇలా చేస్తే ఎక్కువ లాభాలు రావని, క్యూ1బీ క్యాటగిరిలో ఐపీవోలు, హైనెట్ వర్త్ స్టాక్స్‌పై పెట్టుబడి పెడితే భారీ లాభాలు ఆర్జించవచ్చంటూ సూచనలు చేశారు.



## ఉద్యమకారుడు నోముల నర్సిరెడ్డికి నివాళు లర్పించిన ఉద్యమకారుల ఫోరం నాయకులు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు నోముల నర్సిరెడ్డి మృతి బాధాకరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఏదుళ్ళగూడెం గ్రామానికి చెందిన నోముల నర్సిరెడ్డి ఆదివారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు అనారోగ్యంతో మరణించగా ఆదివారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నర్సిరెడ్డి పార్తివదేహానికి ఉద్యమకారుల ఫోరం నాయకులు పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ప్రతి కార్యక్రమంలో నర్సిరెడ్డి ముందుండి పాల్గొనేవాడని ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,దండ మల్లికార్జున్,కొండూరు సత్తయ్య పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో వసూళ్ల పర్వం..!!

(మొదటి పేజీ తరువాయి)

దేవాలయానికి అభిషేకానికి వచ్చిన అయ్యప్ప మాలధారణ భక్తులు ఆలయ యాజమాన్య తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 500 రూపాయలు ఇస్తేనే అభిషేకం చేస్తాం, లేదు అంటే ఆలయంలో నుంచి వెళ్ళండి అంటూ ఆలయంలోని అర్చకులు అయ్యప్ప మాలధారణ భక్తులతో ప్రవర్తించిన తీరు ఃఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు కాదు..వ్యాపార కేంద్రాలుః అని స్పష్టం అవుతుంది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురి అయిన అయ్యప్ప మాలధారణ భక్తులు మహాదేవపూర్ అయ్యప్ప ఆలయంలో భక్తి ముసుగులో జరుగుతున్న వ్యాపారంపై హిందూ సంఘాలకు జరిగిన విషయాన్ని స్పష్టం చేయగా.. గతంలో కూడా సదరు ఆలయంపై ఇలాంటి ఫిర్యాదులు అందాయని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆలయానికి వెళ్లే ఏ ఒక్క భక్తుడు అసంతృప్తి చెందకూడదని అన్నారు.



# యువత స్వయం కృషితో ఎదగాలి

**కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** యువత స్వయం కృషితో ఎదగాలని కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ సూచించారు. కడ్తాల్ మండల గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ కి చెందిన శీను మమత కడ్తాల్ మండల కేంద్రంలో మన్విత లేడీస్ కార్నర్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగడం ఎంతో గొప్ప విషయమని అలా స్వయంకృషితో ఎదగాలని దృఢ నిశ్చయంతో శీను మమత మాన్విత లేడీస్ కార్నర్ పెట్టడం జరిగిందని ఈరోజు మాన్విత లేడీస్ కార్నర్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగిందని వారు మంచి లాభాలతో ముందుకు వెళ్లాలని వారు అన్నారు. శీను మమత



దంపతులను దశరథ్ నాయక్ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్ ప్రియా రమేష్ నాయక్ శీను నాయక్ నాయకులు బాబా కుట్యా సక్రు హరి గోపి జగన్ రమేష్ పవన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మున్సిపాలిటీపై రెండో సారి గులాబీ జెండా ఎగురవేద్దాం:పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** బలమైన నాయకత్వం, క్యాడర్,ప్రజా బలం ఉన్న శంకర్ పల్లి మున్సిపాలిటీలో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పెట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.శంకర్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం వైభవ్ కన్వేషన్ లో జరిగింది.మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయలేదన్నారు.మున్సిపాలిటీ లలో అనేక సమస్యలు నెలకొన్నాయని,వాటి పరిష్కారంలో ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపటం లేదన్నారు. శంకర్ పల్లి మునిసిపల్ పరిధిలో రోడ్లు అద్వానంగా తయారు అయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపే ధ్యే?యంగా ముందుకు సాగాలన్నారు. వార్డుల వారిగా పార్టీనీ బలోపేతం చేయాలనీ సూచించారు. త్వరలో మునిసిపల్ పరిధిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ మాజీ జడ్పీటీసీ కే నారాయణ, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ మాణిక్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బిసొల్లా శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ ప్రభు గౌడ్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్శి బాల కృష్ణ, ఏజాస్, వేణుగోపాల్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు దీప్తికి ఘన సన్మానం



**రామన్నపేట, క్రైమ్ మిర్రర్:** రామన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న దూదిపాల దీప్తి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. సావిత్రి జ్యోతిబాపులే జయంతి సందర్భంగా జనవరి 3న జిల్లా స్థాయిలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దీప్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయిని సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకుని బాలిక విద్యలో గణనీయమైన మార్పులకు కృషి చెయ్యాలి అని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి,డిఇఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచులందరూ ఐక్యతతో గ్రామాల అభివృద్ధి చేసుకోవాలి

**ఎమ్మెల్యే వేముల వీరేశం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన కాటం వెంకటేశం ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచులందరూ ఐక్యతతో ఉండి గ్రామాల అభివృద్ధి చేయాలని వారు కోరినారు. ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాల అని సర్పంచ్లను కోరినారు. నా వంతుగా పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఉపాధ్యక్షులు జోగు సురేష్ తాళ్లవేలంలా. ప్రధాన కార్యదర్శి ఆవుల సునీత యాదయ్య సంకెనపల్లి. కార్యదర్శి మిర్యాల వెంకటేశం నేరడ .కోశాధికారి మహిపాల్ రెడ్డి వణిపాకల .మరియు ఎలుకట్టి సర్పంచ్ సాగర్ల యాదమ్మ యాదయ్య బొంగుని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ. చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్. పిట్టంపల్లి సర్పంచ్ అందే అండాలు రాములు పాల్గొన్నారు.

# గుండ్రాంపల్లి గ్రంధాలయానికి పుస్తకాల వితరణ చేసిన - హైదరాబాద్ బుక్ ఫేర్.

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** హైదరాబాదులో ఇటీవల నిర్వహించిన 38వ జాతీయ పుస్తక ప్రదర్శనలో పల్లె గ్రంథాలయాలకు పుస్తకాలు అనే కార్యక్రమం ద్వారా సేకరించిన పుస్తకాలను హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకూబ్ ప్రధాన కార్యదర్శి, ఈ ఆర్. వాసు కోశాధికారి పి. నారాయణ రెడ్డి సంయుక్తంగా గుండ్రాంపల్లి గ్రంథాలయ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ కి సుమారు 200 పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బుక్ ఫేర్ అధ్యక్షులు యాకూబ్ మాట్లాడుతూ మేము పల్లె గ్రంథాలయాల కోసం సేకరించిన పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా వివిధ పల్లె గ్రంథాలయాలకు ప్రతి సంవత్సరం అందజేయడం జరుగుతుంది. దానిలో భాగంగా రెండు దశాబ్దాల నుండి నిర్వహించడం అభినందనీయమని అన్నారు . ఈ సందర్భంగా గ్రంథాలయ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ విధంగా గ్రామీణ గ్రంథాలయాలకు పుస్తకాల వితరణ చేయడం చాల సంతోషంగా ఉంది అని పుస్తకాల కొనుగోలు భారం తగ్గిందని హైదరాబాద్ బుక్ ఫేర్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాళోజి గ్రంథాలయ అధ్యక్షులు అందోజు నాగభూషణం, యువ రచయిత బి. గోపి కృష్ణ, పెద్దపల్లి కి చెందిన వెంకట్రావు పల్లి గ్రంథాలయ ప్రతినిధి సంజీవ, పరుష రామ్ తదితర పాల్గొన్నారు.



# ప్రముఖ విద్యావేత్త ఎం ఎన్ రెడ్డి కన్నుమూత

ప్రముఖుల నివాళులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ ముప్పా నరసింహ రెడ్డి ఆదివారం కన్నుమూశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన, అక్కడే మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించారు. లెక్చరర్‌గా, రీడర్‌గా, అనంతరం భూవిజ్ఞాన విభాగంలో ప్రొఫెసర్‌గా (1990–2001) విధులు నిర్వహిస్తూ,విభాగాధిపతిగా (1995–1998) కూడా బాధ్యతలు నిర్వర్తించారు.ఎనిమిది మంది పీహెచ్.డీ విద్యార్థులను మార్గనిర్దేశం చేసి, జాతీయ స్థాయి పరిశోధన ప్రాజెక్టులకు విలువైన సేవలు అందించారు. 1989లో నిర్వహించిన 8వ భారతీయ అంతార్కిటికా శాస్త్రయాత్రలో భారతీయ విశ్వవిద్యాలయాల తరఫున ఏకైక ప్రతినిధిగా పాల్గొని విశేష ప్రశంసా పత్రం పొందడం ఆయన జీవితంలోని అత్యంత గౌరవప్రద ఘట్టం.అనంతరం మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యుడిగా,పోచంపల్లిలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఛైర్మన్‌గా (2004–2007), అలాగే ఢిల్లీ ఐఐటి గవర్నింగ్ బాడీ సభ్యుడిగా సేవలందించి విద్యా రంగానికి విశేష గౌరవం తీసుకొచ్చారు. వృత్తిపరమైన విజయాలకే పరిమితం కాకుండా, కుటుంబానికి అంకితమైన వ్యక్తిగా, సత్యనిష్ఠ, మానవీయత, వినయంతో అందరి గౌరవాన్ని పొందారు. ఆయన జ్ఞానం, మార్గదర్శకత్వం అనేక జీవితాలను ప్రభావితం చేసింది.జ్ఞానం, సేవ, విలువలతో నిర్మితమైన ఆయన వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది.

## ఆదిమహావిష్ణు దేవాలయ హుండీ లెక్కింపు



**చౌటుప్పల్.జనవరి 04. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం,దేవలమ్మ నాగారం గ్రామంలో ఉన్న ఆదిమహావిష్ణు దేవాలయంలో ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన ఆదాయ హుండీ లెక్కింపును ఆదివారం జరపగా బ్రహ్మోత్సవాల సందర్భంగా 1,62,000 రూపాయలు దేవాలయమునకు వచ్చినట్లు దేవాలయ కమిటీ ఛైర్మన్ వరకాంతము జంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జంగం శ్రీనివాస్ రెడ్డి, అత్తాపురం వెంకట్ రెడ్డి సర్పంచ్ సుర్వి గౌరీ శ్రీను గౌడ్,గట్టు సుధాకర్, పన్నాల రాజు రెడ్డి, రమేష్, దానయ్య, సాలయ్య, రాము, మైసయ్య, సత్తయ్య, మనోహర్ గుప్తా, శ్రీను,రాములు, భిక్షపతి,శ్రీను,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మోడల్ స్కూల్ ను సందర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ





విద్యార్థుల సంక్షేమానికి భరోసా

**మంచిర్యాల, 04 జనవరి (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో ఉన్న మోడల్ స్కూల్‌ను ఆదివారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించి, వారి విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భవిష్యత్తులో కల్పించాల్సిన సౌకర్యాలపై పాఠశాల అధికారులతో చర్చించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రభుత్వానికి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉన్నదని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహార విందులో పాల్గొని, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమం ,నాణ్యమైన విద్య కోసం తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల్లో దోబీ పోస్టు రజకులకే కేటాయించాలి ? గోపి రజక



102 జీవోను అమలు చేయాలన్న కొల్లూరు లక్ష్మనారాయణ

జలధునాతన ధోబీ ఘాట్ ఏర్పాటు చేయాలన్న సంగెం రమేష్

**వరంగల్, జనవరి 04(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రజకుల జీవితాలు మారుతాయని ఆశపడ్డాం కానీ ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు అడియాశలైనాయని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక వాపోయారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని వాసవి పంక్షన్ హాల్లో నర్సంపేట రజక సంఘం అధ్యక్షులు కొల్లూరు లక్ష్మనారాయణ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశానికి డాక్టర్ పొనుగోటి గోపాల్ ,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్ , ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జిల్లా నాయకులు సంగెం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయకపోవడంతో రజక వృత్తిదారులకు అందవలసిన సంక్షేమ పథకాలు అందకపోవడంతో వృత్తిదారులు అయోమయంలో పడ్డారని కాబట్టి తక్షణమే ఫెడరేషన్ ఛైర్మన్ ను ఏర్పాటు చేసి 1000 కోట్లు కేటాయించాలని ప్రజాసంక్షేమ ప్రభుత్వం అని ప్రకటించిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని కోరారు. డివిజన్ అధ్యక్షులు కొల్లూరు లక్ష్మనారాయణ మాట్లాడుతూ దోబీ కాంట్రాక్టు రజకులకే కేటాయించాలని తీసుకొచ్చిన గత ప్రభుత్వం 102 జీవోను ఈ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. నర్సంపేటలో నూతనంగా నిర్మిస్తున్న 250 పడకల ప్రభుత్వ హాస్పిటల్లో , మెడికల్ కాలేజీ హాస్టల్ , గురుకుల హాస్టల్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో దోబీ కాంట్రాక్టు రజకులకే కేటాయిం చాలని అదేవిధంగా దోబీ పోస్టులు రజకులకే కేటా యించాలని వారన్నారు. ముఖ్యనాయకుల సమావేశానికి డివిజన్ గౌరవ అధ్యక్షులు రాయరాకుల సారంగపాణి, జిల్లా నాయకులు మామిడాల నర్సయ్య, జిల్లా గౌరవ సలహాదారులు గాదె భద్రయ్య,చెన్నరావుపేట మండల అధ్యక్షులు ఉప్పుల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి బర్ల యాకయ్య, దుగ్గొండి మండలం అధ్యక్షులు రాయరాకుల జాకీ, నర్సంపేట పట్టణ మాజీ అధ్యక్షులు ఐలోని శ్రీను, ప్రధాన కార్యదర్శి తరిగొప్పుల రమేష్, కమిటీ సభ్యులు కొల్లూరు భాస్కర్,చౌదారం బాలయ్య,గుడికందుల సదయ్య,నెల్లుట్ల సాంబయ్య, సంగెం రామచంద్రు,ఉప్పుల పరమేష్ పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజుకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడి అశోక్,బీసీ సంఘం నాయకులు బొల్లోజు నరేంద్రాచారి,కొంతం శరత్,వద్దిరాజు అఖిల్ తదితరులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.బీఆర్ఎస్ నాయకులు కే.ఎస్.రాజు పటేల్ (దుబ్బాక), ఎన్.సత్యానంద్ (కొత్తగూడెం),జీ.శ్రీనివాస్ (సంగారెడ్డి), ఇల్లందు నెహ్రూనగర్ కు చెందిన బానోత్ సంతోష్,బానోత్ సంపత్,ఇనుగుర్తి మండలం కోమటిపల్లి వాస్తవ్యుడు ఇస్లావత్ సుధాకర్ తదితరులు ఎంపీ రవిచంద్రను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.అలాగే, హైదరాబాద్ లో ఆర్కిటెక్చర్-ఇంటీరియర్ డిజైనింగ్ స్టూడియో నేటివ్ కంపెనీ వ్యవస్థాపకులు శీలపురెడ్డి ఆశ్రేషరెడ్డి, శీలపురెడ్డి శ్రీకాంత్ రెడ్డిలు ఎంపీ వద్దిరాజును కలిసి ఆశీస్సులు అందుకున్నారు.





# బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా ఆకుల శివ

**పుట్ట మధుకు ప్రత్యేక ధన్యవాదములు : ఆకుల శివ**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** బీసీ వర్గాలకు చెందిన వ్యక్తులు స్థానిక స్థాయిలో నాయకత్వ బాధ్యతలు చేపట్టినప్పుడు రాజకీయాలలో సామాజిక న్యాయం అనేది సమతుల్యం అవుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ఆదివారం మహాదేవపూర్ మండలంలో పర్యటించిన పుట్ట మధు మండలంలోని పలు గ్రామాలకు కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్తు కార్యచరణ పై సుదీర్ఘ చర్చ జరిపారు. ఇదే క్రమంలో... బీఆర్ఎస్ సూరారం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ుగా ఆకుల శివ (బీసి బిడ్డ..), ఉపాధ్యక్షులుగా రత్న రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మల్లారపు శంకరి మరియూ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల శివ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి సంబంది,ంచిన ప్రణాళికలను, లక్ష్యలను రూపొందించడానికి, గ్రామస్తులతో తరచుగా సమావేశమై వారి సమస్యలను తెలుసు కుని పనితీరులో పారదర్శకత పాటించి, గ్రామస్తులకు జవాబు దారీగా ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు.

# ఎబివిపి రాష్ట్ర అధ్యక్షులుగా మూసిఒడ్డు సింగారం వాసి



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** ఎబివిపి రాష్ట్ర అధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం, మూసి ఒడ్డు సింగారం గ్రామానికి చెందిన డా. రావుల కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే 44వ ఎబివిపి రాష్ట్ర మహా సభలలో ఎన్నుకున్నట్లు తెలిపారు. అతి సామాన్య నిరుపేద కుటుంబం నుంచి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి నేడు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు పలువురు అభినందించారు.

# గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గానికి సన్మానం

**సన్మానించిన మాజీ సర్పంచు సామ తిరుమల్ రెడ్డి**



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోరిపిరాల గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గానికి సన్మానం చేసిన మోరిపిరాల గ్రామ మాజీ సర్పంచ్ సామ తిరుమ్మల్ రెడ్డి.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీల అతీతంగా గ్రామ అభిరుద్ది చేసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ ఆంబోజు ధనమ్మ శంకరయ్య,వార్డ్ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో అన్ని వసతులు కల్పిస్తాం: ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

**కలెక్టర్‌తో కలిసి జిల్లా కేంద్ర గ్రంథాలయం పరిశీలన**



**మంచిర్యాల జనవరి 4 క్రైమ్ మిర్రర్ :** గ్రంథాలయాల్లో పాఠకులకు, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు కావాల్సిన అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ భరోసా ఇచ్చారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించి, అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగం, గ్రంథాలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్, పోటీ పరీక్షల పుస్తకాలు ఇతర పఠన సామగ్రిని ఇప్పటికే సమకూర్చడం జరిగింది. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులు మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం వరుసగా ఉద్యోగ నియామకాలు చేపడుతోందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను ఆధునీకరించి, అభ్యర్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు గ్రంథాలయాల్లో ఉన్న వనరులను వాడుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే అనేక అభివృద్ధి పనులు





**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలో ఎనిమిదో వార్డు చంద్రపూరి కాలనీలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పర్యటించారు బాకీ కార్డులను చిరుమర్తి లింగయ్య పంపిణీ చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు బాకీ కార్డులను ప్రజలకు అందించారు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ అభివృద్ధి సంక్షమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశామన్నారు చిట్యాల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ హయాంలో కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చాం అని దాదాపు 30 కోట్లతో పట్టణంలో అనేక సీసీ రోడ్లు డ్రైనేజీలు వైకుంఠధామాలు, కుల సంఘ భవనాలు అనేక అభివృద్ధి పనులు బిఆర్ఎస్ ప్రభుత్వం లో పూర్తి చేసాం అని అన్నారు ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో శేపూరి రవీందర్, కూరెల లింగస్వామి, జడల ఆది మల్లయ్య, జిట్టా బొందయ్య, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, మెండే సైదులు, ఆగు అశోక్,ఆవుల ఆనంద్, జిట్టా శేఖర్ ,దగ్గుల సైదులు, పాల నవీన్, కంభంపాటి నరసింహ, దయ్యాల శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సంస్థాన్ నారాయణపురం లో సర్పంచ్ అధ్యక్షతన మొదటి గ్రామ సభ





**సంస్థాన్ నారాయణపురం, జనవరి 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతి కార్యాలయంలో ఉపాధి హామీ 16వ విడత సోషల్ అడిట్ గ్రామసభ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇందులో 01/04/2024 సంవత్సరం నుండి 31/03/2025 వరకు చేసిన పనులకు సంబందించి పనుల నాణ్యత,కూలీలు చేసిన పనులను కొలతల ప్రకారం జరిగినవి ఎంబి ప్రకారం పని జరిగింది. నేషనల్ మొబైల్ మనిటరీంగ్ సిస్టమ్ ద్వారా హాజరు వేయడం వంటి విషయాల పైన చర్చించడం జరిగింది. ఉపాధి హామీ పథకశీ సంబంధించిన పనులను సక్రమంగా నడిపించే విధంగా చేసుకుందాం అని ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డ్ సభ్యులు సూర పెల్లి వెంకటేష్, మందుగుల బాలకృష్ణ, పందుల యాదగిరి, బాల్గురి శివ, పట్నం బాలకృష్ణ, సభవత్ రఘు, సింగం బిక్షపతి, కట్ల వనజ, చిలివేలు రమాదేవి శంకర్, నీళ్ల అనిత, చింతల శైలజ, సిరిపంగా ప్రశాంతి, మహమ్మద్ హలీమా, అధికారులు పంచాయతి సెక్రటరీ, బి.ఆర్. పి కాషాయ్య టి. ఏ సైదులు ఎఫ్.ఏ నర్సింహ్మా, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఆడబిడ్డ పెళ్లికి దశరథ్ నాయక్ ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండల కేంద్రంలోని సలార్ పూర్ గ్రామంలో సుల్తానా గఫూర్ జానీ దంపతుల కూతురు కౌసర్ బేగం పెండ్లికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ 21,000 రూపాయలు, పట్టుచీర కానుకగా ఇచ్చారు. అలాగే సోలార్ పూర్ గ్రామ సర్పంచ్ ప్రియా రమేష్ 21000 రూపాయలు తమ వంతు సాయం చేశారు. పెళ్లికూతురు తల్లిదండ్రులు సుల్తానా గఫూర్ జానీ మాట్లాడుతూ.. కడ్తాల్ మండలం కేంద్రంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ని, సాలార్ పూర్ గ్రామ సర్పంచ్ ప్రియా రమేష్ ను తమ బిడ్డ పెండ్లి కోసం సహాయం చేయమని అడగగా వెంటనే ఆయన ఒక పెద్దన్న ల స్పందించి సాయం చేయడం సంతోషకరం అన్నారు. ఇద్దరు బిఆర్ఎస్ నాయకులకు తమ కుటుంబ సభ్యుల తరపున శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియా రమేష్, బాబా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగులు కు ఇవాళ అర్పించిన సిఐటీయు నాయకులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల హమాలీ సంఘం సీనియర్ నాయకులు కా,ఏశబోయిన గంగులు అకాల మరణం హమాలీ సంఘం ( సిఐటీయు)కు తీరని లోటని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మార్కెట్ యార్డు ఆవరణలో ఆదివారం నాడు జరిగిన కా, ఏశబోయిన గంగులు సంతాప సభ కు వారు హాజరై మాట్లాడారు. హమాలీ సంఘం హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన గంగులు మృతి విచారకరం అని అన్నారు. ముందుగా గంగులు చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మెట్టు నర్సింహా, పరమేష్, హమాలీ సంఘం అధ్యక్షులు మల్లెబోయిన సింహాద్రి, నాయకులు దూడెల యాదయ్య,నర్రముల లింగస్వామి, సుక్క వెంకన్న,పొలిమెర శేఖర్,సాదం పోలురాజు,దుర్గం యాదయ్య, బొబ్బిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాతృదేవోభవ అనాధ ఆశ్రమం సహాయం

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన నోముల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి చెందిన నోముల యదయ్యకు మాతృదేవోభవ అనాధ ఆశ్రమం చైర్మన్ గట్టుగిరి సహకారంతో 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు,అలాగే దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న మాతృదేవో భావ అనాథ ఆశ్రమం నిర్వాహకులు గిరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల సత్యనారాయణ, రాసమల్ల బాలకృష్ణ, ఇటికల రామకృష్ణ, ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు



# జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగురి వాసవి..!

**నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి అభినందనలు తెలిపారు.**



**పాలేరు జనవరి 04 ( క్రైమ్ మిర్రర్):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు అధ్యక్షతన ఆర్యవైశ్యులలో పార్టీలకు అతీతంగా రాజకీయంగా గ్రామపంచాయతీ ఎలక్షన్లో గెలుపొందిన సర్పంచులకు ఉపసర్పంచులకు వార్డ్ మెంబర్స్ కు సన్మానించుట జరిగినది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలముకు సంబంధించి రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్ వంగవేటి పవన్ కుమార్ రాయపూడి రోహిత్ రాజేశ్వరపురం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ పెనుగొండ పద్మావతి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభ కార్యవర్గం మరియు జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంత రావు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్ కల్పన గెలుపొందిన వారికి అభినందనలు తెలియజేయడం జరిగినది రాజకీయంగా గెలుపొందిన వారు మాట్లాడుతూ ప్రజలు మా మీద నమ్మకంతో ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్నందుకు మా వంతుగా గ్రామపంచాయతీలకి కృషి చేస్తూ బాధ్యతగా ప్రతి ఒక్కరి సమస్యలలో పాల్గొని అధికారులు గౌరవ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించి గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు.

# గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి రాఘవాపురం సర్పంచ్ వినతి పత్రం

**గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి రాఘవాపురం సర్పంచ్ వినతి పత్రం**



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామ పంచాయతీ నూతన సర్పంచుగా గెలిచిన నెల రోజుల్లోపే ప్రధానంగా గ్రామ సమస్యలపై దృష్టి పెట్టిన సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్ మరియు పాలకవర్గం. ఆదివారం రోజు రాఘవాపురం గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు సుమారుగా 40 మంది వరకు ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యని స్వయంగా వారి నివాసంలో కలవడం జరిగింది. ఎన్నో ఏళ్ల నుండి పల్లెర్ల గ్రామం నుండి రాఘవాపురం గ్రామం మీదుగా దుప్పల్లి స్టేజీ వరకి డాంబర్ రోడ్డు లేకపోవడం,ఉన్నటువంటి మట్టి రోడ్డులో అనేక ప్రమాదాలు జరగడం ముఖ్యంగా రైతులు వర్షాకాల సమయంలో చాలా ఇబ్బందులు పడడంవంటి సమస్యల దృష్ట్యా గ్రామంలోని ఈ రోడ్డు సమస్యను ప్రధాన సమస్యగా చూపిస్తూ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని సమర్పించి పలు సమస్యలు చెప్పడం జరిగింది. ఈ విషయంపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మొదటి విడతలోనే మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# ఆత్మకూరు(ఎం)లో ఉచిత దంత వైద్య శిబిరం ప్రారంభం





**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 04:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూరు(ఎం)మండల శాఖ ఆధ్వర్యంలో పల్లెర్ల గ్రామ పంచాయతీ మధిర సిద్దాపురం గ్రామానికి చెందిన ఏనుగు సత్యనారాయణ రెడ్డి ఫాం హౌజ్ లో ఉచిత దంత వైద్య శిబిరం యుఎస్ఏ కు చెందిన డాక్టర్ ఉజ్వల్ రెడ్డి గుమ్మి నిర్వహించారు. ఈ దంత వైద్య శిబిరం నాలుగు రోజులు నడుస్తుంది. ఈ శిబిరంలో ఆదివారం రోజు 30 మంది పేషెంట్లకు వైద్య సదుపాయం అందింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సేవ చేయటం అదృష్టంగా భావిస్తున్నానని మిగతా వైద్య సేవలు కొరకు హైదరాబాద్ పంపుతామని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటీసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, ఆత్మకూరు(ఎం)మాజీ ఎంపిపీ ప్రతికంఠం హేమలత రాజు,పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్,రెడ్ క్రాస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్,సభ్యులు తవిటి మురళీ,జెట్ట యాదగిరి,ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతగాని మల్లేశం,ఎన్ఆర్ఐలు గుమ్మి దయానంద్,ఏనుగు వెంకటరెడ్డిలు వారి కుటుంబ సభ్యులు మరియు ఏనుగు రామ లక్ష్మరెడ్డి,మాద నర్సయ్య,తుమ్మల నర్సరెడ్డి, జక్కుల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం మహా దానం

డిసిసి అధికార ప్రతినిధి - గూడూరు శ్రీనివాస్ రెడ్డి
కడ్తాల్ సర్పంచ్ - రాయికంటి బిక్షపతి

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్): కడ్తాల్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మరియు లియో క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులు శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రగతి హై స్కూల్ ఆవరణలో రక్తదాన మహా శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క రక్తదాన మహా శిబిరానికి ముఖ్య అతిథులుగా మాజీ గవర్నర్ పిడిజి లయన్ చెన్నకిషన్ రెడ్డి మరియు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువకులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో, అన్ని రకాల వైద్య భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రక్త సేకరణ చేపట్టారు. రక్తదాతల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అనంతరం వారికి అవసరమైన ఆహారం మరియు విశ్రాంతి సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజంలో మానవత్వాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి యువత నుంచి విశేష స్పందన లభించడం చాలా సంతోషం అని అన్నారు. రక్తదానం అనేది అత్యంత గొప్ప సేవ అని, మనం ఇచ్చే ఒక్క చుక్క రక్తం ఎవరో ఒకరి ప్రాణాన్ని కాపాడుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తం కొరత ఉన్న



సమయంలో ఇలాంటి శిబిరాలు ఎంతో అవసరమని, భవిష్యత్తులో కూడా లియో క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన వైద్య బృందానికి, స్వచ్ఛంద సేవకులకు మరియు రక్తదాతలకు లియో క్లబ్ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, మాజీ డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సెక్రటరీ గంప శ్రీను, ట్రెసరరీ శ్రీనివాస్ రెడ్డి, ధర్మేందర్, శేషేందర్, క్యాంప్ చైర్మన్ క్యామ రాజేష్, లయన్ రమేష్, లయన్ చేగురి వెంకటేష్, లయన్ పిప్పిళ్ళ వెంకటేష్, లయన్ జహంగీర్ అలీ, లయన్ వేణుపంతులు, లయన్ రాజు, లయన్ మహేష్, వార్డ్ సభ్యులు జాంగీర్ బాబా, మంకీ మహేష్, భానుకిరణ్, చేగురి మహేష్, ముత్తి కృష్ణ, కర్రోళ్ల రమేష్ మరియు రక్తదాన దాతలు పాల్గొన్నారు.

# సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్‌లైన్ పనులు శంకుస్థాపన చేసిన కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జనవరి 04 (క్రైమ్ మిర్రర్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్‌లైన్ పనుల శంకుస్థాపన కు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో జలముదుకులు, నీటి నిల్వ సమస్యలు తీవ్రంగా ఎదురవుతు న్నాయని తెలిపారు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ పనులు పూర్తయిన తర్వాత డ్రైనేజ్ సమస్యలు, వర్షపు నీరు నిలిచిపోయే పరిస్థితులు గణనీయంగా తగ్గి, ప్రాంత ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అధికారులు మరియు కాంట్రాక్టర్లు నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేసేలా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ



పథకాలకు ఆకర్షితులై, ద్వారంపూడి నాగిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాలనీ వాసులు హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికతో స్థానికంగా కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాయి అని హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగి రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ తులసి, అర్చన, భాస్కర్ రెడ్డి, హరికిరణ్,కరణ్ రాజు చారి,చందు, రాహుల్, బాలాజీ, జగదీష్, కొమరయ్య,ఆటో రవి, సలోమీ, మౌలాలి, శ్రీనివాస్,కృష్ణ,శంకర్,వినోద్,అశ్విన్,తదితరులు పాల్గొన్నారు.






## రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమావేశం

ఖమ్మం (క్రైమ్ మిర్రర్) : ఈ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమావేశం రాష్ట్ర నాయకులు హాజరు అయ్యి తదుపరి కార్యాచరణ తెలియజేశారు. గౌరవ అధ్యక్షులు భూపాల్ అన్న గారు, రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య గారు , రాష్ట్ర నాయకులు మరియు ఇతర జిల్లాల అధ్యక్షులు సుమన్,నాగరాజు, చిరుమప్ప, రాజు,రత్నం. మరియు ఖమ్మం జిల్లా నాయకులు అధ్యక్షురాలు శ్రీదేవి, కిషోర్, ప్రణీత,మజీద్ మియా,ప్రసన్న కుమార్, శ్రీకాంత్ భద్రాద్రి జిల్లా/ ఖమ్మం జిల్లా ఆరోగ్యమిత్రలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఒంటరితనం భరించలేక వృద్ధుడి ఆత్మహత్య



రామకృష్ణాపూర్ జనవరి 4 (క్రైమ్ మిర్రర్): రామకృష్ణాపూర్ భగత్ సింగ్ నగర్‌లో నివసించే బచ్చు సుదర్శన్ (75) అనే వృద్ధుడు ఆదివారం ఇంటి వరండాలోని కిటికీకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య 20 సంవత్సరాల క్రితమే మృతి చెందగా, కుమారులు హైదరాబాద్‌లో నివసి స్తుండటంతో వృద్ధుడు ఒంటరిగా జీవిస్తున్నాడు. ఒంటరితనం భరించలేక ఈ దారుణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుమారుడు బచ్చు సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భూమేష్ తెలిపారు.



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలతో పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## తిమ్మారెడ్డిగూడ సర్పంచ్ గుత్తి చెన్నయ్య ను సన్మానించిన వెంకమ్మ గూడ సర్పంచ్



క్రైమ్ మిర్రర్ షాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ గుత్తి చెన్నయ్యను కొత్తూరు మండలం చేగూరు వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, తిమ్మారెడ్డి గూడ వార్డు సభ్యులు రోటికాడి రవి, గుత్తి గోపాల్ చేగూరు వెంకమ్మగూడ గ్రామానికి చెందిన సభ్యులు విజయ్, గణేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి..

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం**

**రూ.8 లక్షల అంచనా వ్యయంతో స్లాబ్ నిర్మాణానికి హామీ**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(తలకొండపల్లి) :** తలకొండపల్లి మండలం బల్గుంలపల్లి తండా సేవాలాల్ మహారాజ్, హనుమాన్, తుల్జా భవాని, లింగబసవేశ్వరస్వామి వార్ల గడప ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే నిర్మాణంలో ఉన్న సేవాలాల్ మహారాజ్, హనుమాన్, లింగబసవేశ్వర స్వామి, తల్జాభవాని మాత ఆలయ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బల్గుంలపల్లి తండాలో ఇంత పెద్ద ఎత్తున నిర్మిస్తున్న ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారంగా స్లాబ్ నిర్మాణానికి స్టీల్ అందిస్తానని తెలిపారు. దేవాలయాలు కేవలం ప్రార్థన స్థలాలే కాకుండా మన ఆధ్యాత్మిక సంపద అని, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలైన దేవాలయాలు, కొత్త నిర్మాణాలతో మన భవిష్యత్ తరాలకు అందించే ప్రయత్నాలు గొప్ప శుభపరిణామని అన్నారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాత్లవత్ విజయదాస్ నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ దాస్ నాయక్, ప్రెసిడెంట్ కిషన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, వస్య నాయక్, జనరల్ సెక్రటరీ యాదగిరి, జాయింట్ సెక్రటరీ రమేష్, బాలకృష్ణ, ట్రెజరర్ రవి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బాలు నాయక్, బద్య నాయక్, అడ్వైసర్ దేవ్యా నాయక్, రాజేష్ నాయక్‌లతో పాటు పాల్గొన్నారు.

# డ్రగ్ రహిత ఎల్లమ్మబండ గా తీర్చిదిద్దుదాం

**బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**



**కూకట్ పల్లి, జనవరి 04 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ లో మేరా యువభారత్ సభ్యులు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ నేతృత్వంలో మత్తు పదార్థాల అవగాహన కొరకు యువ చైతన్య యాత్రను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సబ్ ఇన్ స్పెక్టర్ అప్పారావు, నాయకులు రవీందర్ రావు, నర్సింగ్ యాదవ్, దుర్గ ప్రసాద్, జిల్లా గణేష్ కృష్ణం రాజు, స్రవంతి, సయ్యద్, మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ డ్రగ్ రహిత ఎల్లమ్మబండ గా తీర్చిదిద్దడానికి శాయశక్తుల కృషి చేస్తాం అన్నారు. గంజాయి మహమ్మారి వలన నిర్వీర్యం అవుతున్న యువత జీవితాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది అన్నారు. అలాగే యువత సేవ మార్గాన్ని ఎంచుకొని సమాజ సేవలో ముందుండటానికి ప్రయత్నం చేస్తే చెడు ఆలోచనల నుండి మంచి మార్గంలోకి రావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్, రెహమాన్, యూత్ సభ్యులు రామకృష్ణ, సందీప్, సాయి కృష్ణ రెడ్డి, అశోక, నాగరాజు, కూకట్ పల్లి బీజేవైఎం డివిజన్ ప్రెసిడెంట్ రవి కుమార్ యాదవ్, సురేష్, చాంద్ పాషా, భరత్, శ్యాంసన్, సాయి, పెద్ద ఎత్తున యువత, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్ నీల గోపాల్ రెడ్డి కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్, జనవరి 04 (క్రైమ్ మిర్రర్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ప్రగతి నగర్ డివిజన్ (276) పరిధిలో గల ప్రగతి నగర్ ఎన్ఆర్ఐ కాలనీ, చందు లేఔట్ కాలనీ చెందిన నాయకులు ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ నీల గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్ల తిరుపతి, శరత్ రెడ్డి, సందీప్, మెరుగు రమేష్, శివరామకృష్ణ, త్రిమూర్తులు, రాజేష్ గుప్తా, సాయి, గోవర్ధన్ పాల్గొన్నారు.





# రామకృష్ణ కాలనీలో గత 40 సంవత్సరాలుగా అభివృద్ధి పనులను విజయవంతంగా నిర్వహిస్తున్నాం

**కూకట్ పల్లి, జనవరి 04 (క్రైమ్ మిర్రర్) :** గత 40 సంవత్సరాలుగా రామకృష్ణ కాలనీలో వివిధ అభివృద్ధి పనులను విజయవంతంగా నిర్వహిస్తున్నామని రామకృష్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల పనిచేసే వివిధ కార్మికులకు ప్రతి సంవత్సరం శాలువాతో సన్మానించి మెమొంటో, బహుమతులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి, కార్యదర్శి రామచంద్రరావు మాట్లాడుతూ రామకృష్ణ కాలనీలో గత 40 సంవత్సరాల నుంచి వివిధ ప్రభుత్వ అధికారులు, కార్మికులు ఎంతో విజయవంతంగా పనులు నిర్వహిస్తున్నారని, అలాంటి కార్మికులను మేము సన్మానించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, చంగల్రెడ్డి, శ్రీధర్ రావు, లక్ష్మనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, కిషోర్, పురుషోత్తం, కె.వి. రావు, రవి కిరణ్, నరేందర్ రెడ్డి, సునీల్ పటేల్, రాఘవేందర్, ప్రత్యేకంగా కిరణ్ పంతులు విచ్చేసి కేక్ కట్ చేసి కార్మికులకు అందజేశారు.



# ఆరు నెలలుగా నెలకొన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించలేకపోతున్న అధికారులు : రామిడి వీర కర్ణ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్పేట్ సర్కిల్ అల్మాస్గూడలో గత ఆరు నెలలుగా నెలకొన్న డ్రైనేజ్ సమస్యను అధికారులు పరిష్కరించలేకపోయారని ఆరోపించిన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి. బడంగ్పేట్ సర్కిల్ నాదర్గుల్ డివిజన్లోని అల్మాస్గూడ అంబేద్కర్ విగ్రహం దగ్గర గత ఆరు నెలలుగా డ్రైనేజ్ పొంగి పొరుతుండడంతో ఈ ప్రాంతం గుండా ప్రయాణం సాగించే ప్రజలు, విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, గతంలో అధికారులు ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని తాత్కాలిక పనులతో సరిపెట్టడం జరిగిందని దీంతో ఇక్కడి ప్రజలు ఈ డ్రైనేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు డ్రైనేజ్ సమస్యను త్వరగా పరిష్కరించాలని లేనిచో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బడంగ్పేట్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రామిడ్డి వీర కర్ణ రెడ్డి తెలిపారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ నంబర్లలో భారీ మార్పులు... నేటి నుంచే కొత్త నెంబర్లు అమలు

**బాలానగర్, జనవరి 04 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ అధికారుల అధికారిక ఫోన్ నంబర్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. పరిపాలనా సౌలభ్యం, ఏకీకృత విధానాన్ని పాటించేందుకు ఈ మార్పులు చేసినట్లు బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

**87126 సిరీస్ నంబర్ల కేటాయింపు:**

బాలానగర్ శాంతిభద్రతల పోలీస్ స్టేషన్ పరిధిలోని అధికారులకు :ఎయిర్‌టెల్: నెట్‌వర్క్‌కు చెందిన కొత్త సిరీస్ (87126) నంబర్లను కేటాయించారు. ఈ నూతన నంబర్లు నేటి నుంచి నుంచే అమల్లోకి వస్తాయి. గతంలో ఉన్న పాత నంబర్లు ఇకపై పనిచేయవని సీఐ రాజు స్పష్టం చేశారు. ప్రజలకు సూచన ఫిర్యాదులు, అత్యవసర సేవలు లేదా ఇతర సమాచారం కోసం ప్రజలు ఇకపై కేవలం ఈ కొత్త నంబర్లనే సంప్రదించాలని సీఐ నర్సింహా రాజు కోరారు.

**బాలానగర్ పోలీస్ స్టేషన్ కొత్త నంబర్లు**

కీలక అధికారులు, పోలీస్ స్టేషన్ కోసం కేటాయించిన కొత్త ఫోన్ నంబర్లు వివరాలు..ఏసిపి బాలానగర్ ఫోన్ నెంబర్: 8712663092, బాలానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్: 8712663200, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్: 8712663201, సెక్టార్ -1 : 8712663202, సెక్టార్ -2 : 8712663203, సెక్టార్ -3 : 8712663204, సెక్టార్ -4 : 8712663205, డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ : 8712663206, పోలీస్ స్టేషన్ నెంబర్ 8712663209 లకు సంప్రదించవచ్చు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది






**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, జనవరి 04 (క్రైమ్ మిర్రర్) :** సమస్యలు ఏవైనా ఎంత పెద్దవైన వాటి పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో ఆదివారం స్థానికుల ఆహ్వానం మేరకు సమస్యలపై అయన పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కాలనీ పరిధిలో ఉన్న దాదాపు 80% పార్కు స్థలాలు కబ్జా అయ్యాయని ప్రజలు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే హైడ్రా ఇన్స్పెక్టర్ తో బండి రమేష్ ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా లేఅవుట్ పరిధిలోని పార్కు స్థలాలు అన్నింటిలో ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించాలని బండి రమేష్ హైడ్రా అధికారులకు సూచించారు. మౌలిక సదుపాయాలైన రోడ్లు, వీధిదీపాలు, తాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలకు రమేష్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి**

**బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఎన్.వంశీ**



**కూకట్ పల్లి, జనవరి 04 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఎన్.వంశీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. వ్రంధ వైద్య పరీక్షలు చేశారు.

## రాజపేటతండాలో ఉచిత దంత వైద్యశాల..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని రాజపేటతండా గ్రామ పంచాయతీ నందు, ఆదివారం ఉచిత దంత వైద్యశాలను ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ మారగోని వెంకటయ్య ఆధ్వర్యంలో, ప్రజల ఆరోగ్యం దృశ్యా ఆయన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ దంత వైద్య శాలలో గ్రామస్తులు, మండల ప్రజలు పెద్ద ఎత్తున, తమ దంత సమస్యలను పరిశీలించుకున్నారు. వచ్చిన వైద్యుల సలహాలతో, ప్రజలు తగిన సూచనలు పొందారు. మెరుగైన వైద్యం, ఆహారపు అలవాట్లను వైద్యులు ప్రజలకు వివరించారు. ప్రజల క్షమం గురించి ఉచిత దంత వైద్యశాలను ఏర్పాటు చేసిన, మారగోని వెంకటయ్యను మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మునుగోడులో మోటారు వైర్ల దొంగ బీభత్సం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడులో మోటారు దొంగలు బీభత్సం సృష్టించారు.మండల కేంద్రము నుండి నల్లగొండ పోయే దారిలో వాగు బ్రిడ్జి కానుండీ వాగు పరివాహక ప్రాంతాల్లో ఉన్నటువంటి బావుల దగ్గర మోటర్ వైర్లు గుర్తుకు తెలియని వ్యక్తులు దొంగలించి కాపర్ వైర్లను మంటలో కాల్చి తొలగిస్తున్న సమయంలో..రాత్రి 3 గంటల ప్రాంతంలో అటుగా వెళ్లిన రైతులు గమనించి దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు.రైతు దొమ్మాటి శ్రీను తండ్రి బిక్షమయ్య ఊరి శివారులో వ్యవసాయ పొలం దగ్గర మోటర్ బోరుకు ఏర్పాటు చేసిన కరెంట్ రాగి వైరును,పలువురి రైతుల మోటర్ వైర్లను గుర్తుకు తెలియని వ్యక్తులు దొంగిలించుక పోయారని స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై ఇరుగు రవి కుమార్ తెలిపారు..సంఘటన స్థలాన్ని క్లూస్ టీమ్ వారు వచ్చి పరిశీలించి ఆధారాలు సేకరించారని తెలిపారు.



## భరత్ నగర్ హరిహర క్షత్రంలో లక్ష తులసీ అర్చన

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్**

**కూకట్ పల్లి, జనవరి 04 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల భరత్ నగర్ హరిహర క్షత్రంలో ఆదివారం నిర్వహించిన లక్ష తులసీ అర్చన కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, వి.కే. రావు, పవన్ రెడ్డి, సాంబ శివారెడ్డి, మనోహర్ రెడ్డి, సాయిరెడ్డి, బళ్లారి విజయ్, సురేష్, నాగరాజ్, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 04 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనర్గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎమ్.రమేష్ రెడ్డి ని ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## లారీ ఢీకొని బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం గ్రామ శివారులో ఆదివారం రోజు ఉదయం లారీ ఢీకొని పల్సర్ బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి మృతిచెందారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నర్సాపురం గ్రామ సమీపంలో బోరబండగూడెం శివారులో లారీ ఢీకొని సాయి కిరణ్ తలపైగా వెళ్లడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు.అదేవిధంగా బోల్ల దీక్షత్ కుడి తొడ మరియు పొత్తికడుపుపై లారీ యొక్క రెండవ వరుసలోని టైర్ వెళ్లడంతో తీవ్ర గాయాలపాలయి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.సదరు లారీ డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.



# హయాత్ నగర్ కాలనీల వారి ఆశీర్వాదంతో నేడు 1 కోటి 84 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభం

హయాత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**జనవరి 4,(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయక కాలనీలో దశలవారీగా సుమారు 1 కోటి 84 లక్షల వ్యయంతో చేపట్టిన సీ.సీ రోడ్ల నిర్మాణం మరియు భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధి వినాయక కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ,కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ,నేటి వరకు కాలనీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేశారని ప్రశంసించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వారి పాలనలో సిద్ధి వినాయక కాలనీ అభివృద్ధి చెందిందని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందిన కార్పొరేటర్‌ను శాలువతో ఘనంగా సత్కరించి, రానున్న రోజుల్లో వారు రాజకీయంగా మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ,హయత్ నగర్ డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడం తన ప్రధాన బాధ్యతని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ ప్రజల ఆశీర్వాదాలతో నిరంతరాయంగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రస్తుతం తమ పదవీకాలానికి కేవలం ఒక నెల మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ, సిద్ధి వినాయక కాలనీలో మిగిలి ఉన్న వీధుల్లో కూడా సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా సిద్ధి వినాయక కాలనీ పరిసర ప్రాంతాలైన దత్తాత్రేయ కాలనీ, వసంత్ నగర్ కాలనీ,



కోలన్ శివ రెడ్డి పరిసర కాలనీలకు ఎన్నో ఏళ్లుగా ఎదురవుతున్న భూగర్భ డ్రైనేజ్ అవుట్‌లెట్ సమస్యపై వివరించారు. మదర్ డైరీ పరిధిలోని పైప్‌లైన్ ద్వారానే అవుట్ కలపాల్సిన పరిస్థితి ఉండగా, గతంలో ఎందరో ఎన్నో ప్రయత్నాలు విఫలమయ్యాయని తెలిపారు. ఈ సమస్యను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తెలియజేయగానే, ఆయన స్వయంగా మదర్ డైరీ యాజమాన్యంతో చర్చించి, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపి అక్కడే కూర్చుని మరి భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ అవుట్‌లెట్ కలిపేలా చర్యలు తీసుకున్నారని కాలనీవాసులు గుర్తు చేశారు.ఈ విధంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప,బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,నాయకులు సంఘీ అశోక్, కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు, నాని, రాజాశేఖర్, వీరేష్, రామ్ బాబు,రెడ్డి, శ్రీనివాస్, అమిత్, రమణ, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సహారా ఎస్టేట్స్‌లో మహిళల ముగ్గుల పోటీ



మహిళల ప్రతిభకు గుర్తింపు

జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి

**ఎల్బీనగర్ జనవరి 4,(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మన్సూరాబాద్ డివిజన్ సహారా ఎస్టేట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి పాల్గొని పోటీదారులను ప్రోత్సహించారు. ముగ్గుల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి ప్రైజ్ శిరీష లావణ్య, రెండో ప్రైజ్ నిత్యా, మూడో ప్రైజ్ దివ్య లు విజేతలుగా నిలిచారు.అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు (కన్సోలేషన్ ప్రైజులు) అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలో కాలనీ మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో



పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయ పండుగ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా మహిళలు అందంగా ముగ్గులు వేసి కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు అని ఆయన అన్నారు. తెలుగు సంప్రదాయం, సంస్కృతి, కుటుంబ విలువలను నిలబెట్టే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను,ఆనందాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు వేదికగా నిలిచే ఈ తరహా కార్యక్రమాలు ప్రశంసనీయం అని కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు, కాలనీ వాసుల మధ్య స్నేహభావం మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సహారా ఎస్టేట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మొరిశెట్టి సంతోష్ కుమార్,సహారా ఎస్టేట్స్ అసోసియేషన్ సభ్యులు సయ్యద్ జానీ,సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,మంజుల,సరోజినీ,లక్ష్మ సీనియర్ సిటిజన్ మెంబర్ ఎన్.ఆది నారాయణ రెడ్డి,ప్రసాద రావు,ప్రకాష్, వేంకటాద్రి, కాలనీ వాసులు మరయు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సుంకిరెడ్డి ని కలిసిన ఆయా గ్రామాల సర్పంచులు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని నూతనంగా ఎన్నికైన పలు గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం కలిసిన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందించాలని కోరారు. కడ్తాల్ మండలం గానుగుమర్ల తండా సర్పంచ్ సేవ్య నాయక్, రేఖ్య తండా సర్పంచ్ పాత్లవత్ లక్ష్మ, వెల్దండ మండలం చెర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్, ఆమనగల్ మండలం మాలేపల్లి గ్రామ సర్పంచ్ రవి ప్రశాంతి, ఉప సర్పంచ్ రాములు, మాడుగుల మండల పకీర తండా సర్పంచ్ కొండావత్ శ్రీను నాయక్, ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్ తదితరులు సుంకిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తన వంతు తోడ్పాటును తప్పకుండా అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లతో పాటు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి సర్పంచు ఎర్రసోమిరెడ్డిని సన్మానించిన మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లింగరాజుపల్లి సర్పంచు ఎర్ర సోమిరెడ్డిని మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది.మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి నూతన సంవత్సరం సందర్భంగా లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ కొత్త లక్ష్మ రవి గౌడ్, మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువకులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



మునుగోడుకు చెందిన మునగాల యాదగిరి జ్యోతిష్యంలో డాక్టరేట్ పొంది ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ కలువగా శాలువాతో సన్మానించారు.. **క్రైమ్ మిర్రర్ మునుగోడు**